నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

మొక్కలు నాటితే భావితరాలకు రక్ష

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించడంతోపాటు తద్వారా మానవాళి ఆరోగ్యానికి దోహోద పడుతుందని ఎంపీడీఓ నాతి బుజ్జి అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మెర్లపాలెం గ్రామ సచివాలయ ఏరియా నందు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలు వివరించి గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, వై.విజయ్ తల్లి పేరుతో ఒక మొక్కను ఎంపిడిఓ సర్పంచ్ లు మొక్కలు నాటి పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు ఆరోగ్యాన్ని ఇవ్వాలని అన్నారు. సంపూర్ణ స్వచ్ఛత విభాగంలో అధిక జనసాంద్రత కలిగిన ప్రదేశాలలో సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన కోసం ప్రత్యేకించి ఒక ప్రాంతాన్ని లేదా పారిశుధ్య సమస్యను ఎంపిక చేసుకుని దానికి పరిష్కారాన్ని చూపాలి అని తెలియజేసారు. పలు గ్రామాల్లో సర్పంచులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమములో ఈఓపిఆర్‌డి డి.శ్రీనివాస్, మల్లవరపు నాగరాజు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అడిగేదెవరు.. ఆపేదెవరు..?



సెల్లార్ మాయ..! సెట్ బ్యాక్స్ లెవయ్య..!

- కాకినాడలో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణం
- నాలుగు వైపులా సెట్‌బ్యాక్స్ లేకుండా బహుళ అంతస్థుల కట్టడం
- డాక్యుమెంట్ నెం. 16458/2022 మార్టిగేజ్ అఫిడవిట్‌తో 1046.25 స్క్వేర్‌ఫీట్ కెఎంసికి అప్పగించినా ఆగని అక్రమాలు..!
- అరాచకంగా భూగర్భం తొలచి లోతుగా నిబంధనలకు వ్యతిరేకంగా బహుళ అంతస్థుల నిర్మాణం
- డాక్యుమెంట్ నెం. 16457/2022 తో బహుమతిగా ఇచ్చిన 46 గజాల రోడ్డు స్థలం ఉందా...ఆక్రమించేశారా..
- ఈ అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణం వెనుక..అదృశ్యశక్తులు
- రూ.లక్షలాదిగా గత కాకినాడ కమిషనర్ రమేష్‌కి మామూళ్ళు!
- పక్కా స్కెచ్‌తో బహుళ అంతస్థుల అక్రమ కట్టడం



కాకినాడ నగరపాలక పరిధిలో ఎటువంటి నివాస, వాణిజ్య భవనాలు నిర్మించుకోవాలన్నా విధిగా సంబంధిత కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ ఆథారిటీ లేక టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి విధిగా తగిన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ అనుమతుల కోసం ల్యైసెన్స్ సర్వేయర్లు ద్వారా నిర్మాణదారులు దరఖాస్తు చేసుకోవాలి. అయితే లైసెన్స్ సర్వేయర్లు ప్రతీ దరఖాస్తుతోపాటు అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలు, ప్రభుత్వ ఫీజులు ఇలా అన్నీ కూడా విధిగా జత చేయాల్సి ఉంటుంది. అప్పుడు నిర్మాణ అనుమతులు ఆయా సంస్థల ద్వారా దరఖాస్తుదారులకు అందుతాయి. కాకినాడ దేవాలయం వీధిలో బి.ఎ.నెం. 1060/0205/బ/కెకెడి/డిఇ/2022 గా సిల్ట్ గ్రౌండ్ ం నాలుగు అంతస్థుల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఇచ్చిన నిబంధనల మేరకే నిర్మాణాలు సాగించాలని ఆదేశిస్తూ ఈ బహుళ అంతస్థు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1046 చదరపు అడుగులు నిర్మాణం లేక 116 గజాల విడదీయలేని స్థలంను డాక్యుమెంట్ నెంబర్ 16458/2022తో తనఖా కెఎంసికి బహుళ అంతస్తులు యజమానులు చేసియున్నారు. అదేవిధంగా రోడ్డు కోసం డాక్యుమెంట్ నెంబర్ 16457/2022తో 46.80 గజాల స్థలం రోడ్డు, మురుగు కాలవ కోసం బహుమతిగా కాకినాడ కార్పొరేషన్‌కి ఈ బహుళ అంతస్థుల భవన యజమానులు ఇచ్చియున్నారు. ఇన్ని రకాలు నిబంధనలు ప్రభుత్వం పెట్టి నిర్మాణం నిబంధనల ప్రకారం ఇచ్చిన ప్లాన్ మేరకే నిర్మాణాలు జరిగేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా కొందరు అవినీతి అధికారుల ధనదాహం వల్ల అరాచకంగా రెచ్చిపోయి నిబంధనలకు వ్యతిరేకంగా బహుళ అంతస్థుల కట్టడాలు యధేచ్ఛగా నడిచిపోతున్నాయి. ఇక్కడ ఎంత బలితెగించారంటే సిల్ట్ అనుమతులు పార్కింగ్ కోసం ఇవ్వగా... అక్రమంగా సెల్లార్‌గా భూగర్భాన్ని తొలచి లోతుగా నిర్మాణం చేపట్టి రెండు అంతస్తులు నిర్మించినా అడ్డుకొనే అధికారి లేకపోవడం చూస్తుంటే ఈ నిర్మాణం వెనుక గత వైసీపీ ప్రభుత్వం అండదండలు విచ్చలవిడిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కాకినాడలో ఓ బహుళ అంతస్థు భవన కట్టడాల అరాచకంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :

- మిగతా 2 లో..

జల్ జీవన్ మిషన్ పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలి

- రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

రంపచోడవరం,మేజర్‌న్యూస్: రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 11గిరిజన మండలాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలని ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ ఎంక్వైరీ డైరెక్టర్ ఆఫ్ జనరల్‌కు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజ్ఞప్తి చేసారు. మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎంక్వైరీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ కార్యాలయానికి బుధవారం వెళ్ళిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజవర్గం పరిధిలోని 11 మండలాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులు, నాడు నేడు, సీసీ రోడ్లు, దేవీపట్నం మండలంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో జరిగిన పనుల్లో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో 11మండలాల్లో జరిగిన అన్ని పనులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ వినతి పత్రం ఇచ్చారు. దీనిపై డైరెక్టర్ ఆఫ్ జనరల్ సానుకూలంగా స్పందించి విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

అనపర్తి, మేజర్‌న్యూస్ : మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు బుధవారం అనపర్తి గ్రామంలోని శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభమయ్యాయి. ఈ ఆటల పోటీలకు మండలంలోని 7 ప్రభుత్వ స్కూల్స్, 5 ప్రైవేట్ స్కూల్స్‌కు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పివెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, ఆటల్లో కూడా రాణించాలని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. ఆటలవల్ల శరీర ధృత్వంగా ఉంటుందని, మెదడు చురుకుగా ఉంటుందని, ఆరోగ్యానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని అయన అన్నారు. ఈరోజు మండల స్థాయిలో అండర్ 14,అండర్ 17 బాలబాలికల ఆటల పోటీలు, ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ స్కూల్స్ నుండి 410 మంది విద్యార్థులు పాల్గొన్నారని, కోకో, కబడ్డీ, వాలీబాల్, చెస్, సెట్లు తదితర క్రీడలు నిర్వహించడం జరిగిందని, ఈ క్రీడల్లో పాల్గొన్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎన్నుకుని త్వరలో నియోజకవర్గ స్థాయిలో జరిగే ఆటల పోటీల్లో మండలము తరఫున ఆడించడం జరుగుతుందని అన్నారు.నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎన్నుకొని జిల్లాస్థాయి జట్టులో ఆడెందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వారా కుమారి, అనపర్తి మండల కూటమి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మల్లిడి పార్వతి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాస్,ఎంఈఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైస్సార్‌సీపీ నాయకుడు చెల్లుబోయిన జన్మదిన వేడుకలు

అమలాపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చెల్లుబోయిన శ్రీనివాసరావు 52వ జన్మదిన వేడుకలు అమలాపురంలో బుధవారం వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్, అల్లవరం జడ్పిటిసి కొనుకు గౌతమి, అల్లవరం మండల సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉప్పలగుప్తం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బద్రి బాబ్జి, జడ్పిటిసి గెడ్డం సంపత్‌రావు, వైయస్సార్ పార్టీ నాయకులు కుంచే రమణారావు, అమలాపురం జడ్పిటిసి పందిరి శ్రీహరి, రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద శెట్టి, పేరూరు సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్, అమలాపురం రూరల్ మండలం యువజన సంఘం అధ్యక్షులు కేత భానుతేజ, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ దంగేటి డోలామణి రుద్ర, అమలాపురం పట్టణ వైసీపీఐ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంసాని బులి నాని, జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాస్, మండల పరిషత్ అధ్యక్షులు దొమ్మేటి ఉమామహేశ్వర రావు, జడ్పిటీసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు, మున్సిపల్ కౌన్సిలర్ గొవ్వాల రాజేష్, మట్టపర్తి నాగేంద్ర, దొమ్మేటి రాము, చిత్రపు రామకృష్ణ, దొంగనాగ సుధారాణి, బండారు గోవిందు, కముజు రమణ మరియు అభిమానులు, కార్యకర్తలు ఈ వేడుకలోపాల్గొనడం జరిగినది.పుట్టినరోజు సందర్భం గా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్డు, పళ్ళు. హరిమనోవికాస కేంద్రంలో పిల్లలకు పళ్ళు, చాక్లెట్స్, ఇమ్మిడివరప్పాడు ఒల్డ్ ఏజ్ హోం నందు దుప్పట్లు, పళ్ళు, బ్లైండ్ స్కూల్ నందు బోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది.

మున్సిపల్ కమిషనర్‌గా టీ.నాగేంద్ర కుమార్

కొవ్వూరు,మేజర్‌న్యూస్ : కొవ్వూరు మున్సిపల్ కమిషనర్‌గా టీ.నాగేంద్ర కుమార్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. నాగేంద్ర కుమార్ పలాస నుండి కొవ్వూరు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ కొవ్వూరులో గతంలో కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని ఈ నేపథ్యంలో కొవ్వూరు పుష్కరాలలో అనేక సేవలందించి పట్టణానికి మంచి గుర్తింపు తీసుకొచ్చానని అన్నారు. కొవ్వూరు మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకుచర్యలుచేపడతామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కమీషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

జెఎన్‌టీయుకెలో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం ఇండోర్ స్టేడియంలోని పునర్నిర్మించిన బ్యాడ్మింటన్ కోర్టును ఇన్‌ఛార్జిఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమానికిఇన్‌ఛార్జిఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగాఅతిథిగాఇన్‌ఛార్జిరిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర నాథ్ హాజరయ్యారు.యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీ విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, మన జీవితంలో క్రీడలను ఒక భాగంగా మలచుకోవాలన్నారు. సింథటిక్ లేయర్‌తో ఆధునీకరించిన బ్యాడ్మింటన్‌కోర్టు క్రీడాకారులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.అనంతరం ఆయనఇండోర్ స్టేడియంలో కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నీస్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, ఏఈఈ సన్నీ ఫ్రాన్సిస్, ఫిజికల్ డైరెక్టర్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : రంపచోడవరం గురుకుల కళాశాలల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు.రంపచోడవరం గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ అనుచిత చర్యలు వల్ల స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అయిన విద్యార్థులను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం,రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పరామర్శించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో ఏ సమస్యలు ఉన్నాయో విద్యార్థులను అడగారు. గురుకుల పాఠశాలలో నీటి సమస్యలు, బాత్రూమ్ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు ప్రాజెక్ట్ అధికారి,సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కళాశాలలో నీటిసమస్యలు, బాత్రూం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారితెలియజేయడం జరిగింది. విద్యార్థులందరూ బాగా చదువుకొని మంచి ఉద్యోగులు పొందే విధంగా పట్టుదలతో ఎదగాలన్నారు. ఆయా సమస్యలపై రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌తోపాటు మరికొంతమందితో దర్యాప్తు కొరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా సరే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు పనిచేయాలని ఆమె తెలిపారు.ప్రాజెక్ట్ అధికారి వెంట ఆస్పత్రి ఆర్ఎం వెంకట ఇందిరా, వైద్యాధికారులు క్రాంతి కిరణ్, ప్రేమ్ కుమార్,వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.గంగవరం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సస్పెన్షన్..ఏజెన్సీప్రాంతంలో గంగవరం గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన(విద్యార్థులు)బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయులు చుంద్రు రామకృష్ణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విచారణ అధికారిగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీని నియమించినట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ గంగవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన చుంద్రు రామకృష్ణను ముందుగా ప్రాథమిక విచారణ జరిపి విధులు నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ అంశంపై రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీని విచారణ చేసి 20 రోజుల్లో నివేదిక సమర్పించే విధంగా విచారణ అధికారిగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆశోక్ కుమార్

రామచంద్రపురం, మేజర్‌న్యూస్ : రామచంద్రపురం సర్కిల్ పరిధిలో ఎవరైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే నిర్వాహకులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని రామచంద్రపురం సిఐ కె.ఆశోక్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడైనా పేకాట ఆడినా, కోడిపందాలు వేసినా ఉపేక్షించేది లేదన్నారు. వీటిని ఉక్కుపాదంతో అణిచివేయాలని తమకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు.వీటిని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకుని ఇందుకు సంబందించిన సమాచారం ఏమైనా ఉంటే సిఐ, ఎస్ఐలకు తెలియజేయాలన్నారు.

ఈ పండుగల సీజన్‌లలో అశ్లీల నృత్య ప్రదర్శనలు, అసాంఘిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినా సహించేది లేదన్నారు. వీటిని ఏర్పాటు చేసినవారిపై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేసి హిందూదేవుళ్ళను పూజించే ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే అటువంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేస్తామన్నారు. రికార్డింగ్ డ్యాన్సులు, పేకాట, కోడి పందా లు ఏర్పాటు చేసినట్లు ఏదైనా సమాచారంఉంటే తనకు, లేదా ఎస్ఐలకు, కంట్రోల్ రూమ్ నెంబర్‌లకు, 112లకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం ఉబలంక గ్రామానికి చెందిన వేత్స వేంకటేశ్వరరావు, నాగ వరలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు.వీరికి ఆలయ అర్చకబృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

కడెంపాడు అంగన్వాడి సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కడింపాడు అంగన్వాడి కేంద్రంలో సెప్టెంబర్ 18 వ తేదీ బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరపు శ్రీహరి సెక్రటరీ మట్ట స్వప్న ఐసిడిఎస్ సూపర్వైజర్ వి సరోజినీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ వి సరోజినీ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు తెలియజేయడంతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని బాలామృతం యొక్క ప్రయోజనాలు గురించి తల్లులకు చెప్పడం జరిగింది. ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

ఒత్తిళ్లకు తలొగ్గేనా

- దేవాదాయశాఖ అడిషనల్ కమీషనర్ రామచంద్ర మోహన్ ..!
- బరితెగించి పేకాట రాయుళ్లను వెనకేసుకొస్తున్నది ఎవరూ?
- పెకాటరాయుళ్లను కంటితుడుపు చర్యలతో తప్పించే ప్రయత్నం జరుగుతుందా?
- ఛార్జ్ మెమోతో మమ అనిపించుకోవాలనే ప్రయత్నంలో ఎఫ్ఐఆర్‌లో నిందితులు
- దేవదాయ శాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆ ఉద్యోగులు?
- దేవస్థాన పరువు ప్రతిష్టలకు భంగం కలిగినా చోద్యం చూస్తున్న ఈఓ? - తీవ్ర స్థాయిలో బగ్గుమంటున్న భక్తులు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో : రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో అన్నవరం శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఒకటి. భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సత్యదేవుని నెలవైయున్న రత్నగిరికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తున్న కొద్దిమంది ఉద్యోగుల వ్యవహారశైలిపై యిప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారి కొండలరావు, పర్యవేక్షణాధికారి రామారావు దుర్వ్యసనాలకు లోనై హిందూ దేవాదాయ చట్టం 30/1987 నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారు. వీరిపై తుని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమెదైనా చర్యలు శూన్యం...దేవస్థానంలో నియంతల్లా వ్యవహరించే ఏఈఓ కొండలరావు, పర్యవేక్షణాధికారి రామారావు ఇద్దరూ పేకాట కేసులో పోలీసులకు దొరికి ఎఫ్.ఐ.ఆర్. నమోదైనప్పటికీ ఎఫ్.ఐ.ఆర్.నెంబర్ :206/2024తేదీ: 15/09/2024 దేవస్థానం పరువు మర్యాదలకు భంగం కలుగుతున్నా ఈఓ రామచంద్రరావు ఈఉద్యోగులను సస్పెండ్ చేయకపోవడం శోచనీయంగా చెబుతున్నారు. కంటితుడుపు చర్యగా ఛార్జ్ మెమో ఇచ్చి మమ అనిపించాలని నిందితులు ఈఓ పై ఒత్తిళ్లు తెస్తునట్టు సమాచారం.గతంలో కొంతమంది పురోహితులను , ఉద్యోగులను ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించి దేవస్థానం పరువు ప్రతిష్టలకు భంగం కలగించి దుర్వ్యసనాలకు బానిసలైన వారిని అధికారులు ఉద్యోగాల నుండి తొలగించడం కూడా అందరికీ తెలిసిన విషయమే. నిబంధనలు ప్రకారం అడిషనల్ కమిషనర్ హోదాలో ఉన్న ఈఓ రామచంద్రమోహన్ AP CCA RULES Rule-8(c) అనే ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరిచి సత్యదేవుని ప్రతిష్ట గౌరవాలకు భంగం కలగకుండాఅదేవిధంగా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూస్తారా...లేక ఈ చట్టాలను తుంగలోకి తొక్కి ప్రస్తుతం పేకాట ఆడుతూ పట్టుబడిన ఈ ఇద్దరి ఉద్యోగులపై ఏ విధమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా చార్జిమెమో జారీచేసి చరిత్ర మరవని అధికారిగా ముద్రపడతారా అనేది చర్చనీయాంశ మైంది. సిఎం పేషి నుండి సైతం వచ్చే ఒత్తిళ్లకు తలొగ్గి దేవదాయశాఖలో ఉన్నతమైన స్థానంలో ఉన్న ఈఓ ఛార్జ్‌మెమోతో సరిపెడతారా లేక సస్పెండ్ చేస్తారా అనేది వేచిచూడాలి.

అన్నవరప్పాడు అంగన్వాడి సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం అన్నవరప్పాడు అంగన్వాడి కేంద్రం 34 లో అంగన్వాడి 33 34 35 సెంటర్ల విలేజ్ వైస్ పౌష్టికాహారమాసోత్సవాలు కార్యక్రమం సెప్టెంబర్ 18 వ తేదీ బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ వి సరోజినీ ముఖ్య అతిథిగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ వి సరోజినీ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు తెలియజేయడంతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలుపెట్టాలని బాలా మృతం యొక్క ప్రయోజనాలు గురించి తల్లులకు చెప్పడం జరిగి ంది. ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నీలిమ ఎం ఎల్ హెచ్ పి స్పందన అంగన్వాడీ కార్యకర్తలు బి రామలక్ష్మి, ఎస్ దేవి, ఎస్ సుజాత ఆశా కార్యకర్తలు టీ ఆదిలక్ష్మి, టీ మేరీ, డిఅచ్చాయమ్మ లతోపాటు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

కాకరపర్రు అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు

- ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్రీలక్ష్మి

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో సెప్టెంబర్ 18వ తేదీ బుధవారం పౌష్టికా హార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి, జనసేన పార్టీ అధ్యక్షులు సంగీత నాగేశ్వరరావు, సంగీత జయరాజు, మధు,అభినయ సీతారామయ్య, బండి సాయిరాం, సిడిపిఓ శ్రీలక్ష్మి,సూపర్వైజర్ లక్ష్మి,అంగన్వాడి వర్కర్స్ బేబీ కుమారి, దుర్గ, వెంకటలక్ష్మి, రామచంద్రావతి, ఎస్తేర్, నాగలక్ష్మి, దుర్గ, అంగన్వాడి హెల్పర్స్ సత్యవతి, జ్యోతి, కరుణ, రాణి, విజయ, కుమారి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

వర్గీకరణ క్రిమిలేయర్‌ను వ్యతిరేకించాలి

- మాల మహానాడు రాష్ట్ర నాయకులు రత్నకర్

సామర్లకోట, మేజర్ న్యూస్ : మాలలను అప్పర్ క్లాస్‌గా చిత్రీ కరించే క్రిమిలేయర్‌ను మరియు వర్గీకరణను మాలలంతా వ్యతిరే కించా లని మాలల రాష్ట్ర నాయకులు రత్నకర్ పిలు పునిచ్చారు. సామర్లకోట పట్టణం బలుసులపేట డా.అంబేత్కర్ పార్కువద్ద మాలల చైతన్య కార్యక్రమం 13వ వార్డు కౌన్సిలర్,మాల మహానాడు జిల్లా నాయకు లు నేతల హరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు రత్నాకర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మాలలకు తీరని నష్టం కలిగిస్తుందన్నారు. కుటుంబంలో ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించినా ఆ కుటుంబం మొత్తం అప్పర్ క్లాస్ గాఆరిపోతారన్నారు. దానితో జీవితంలో ఆ కుటుంబ ంలో ఎవరికి ఉద్యోగాలు రావన్నారు. ఇప్పటి వరకూ 15 శాతం రిజర్వేషన్ ఉంటేనే మన పరిస్థితి ఇలా ఉంటే ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. వర్గీకరణ మరియు క్రిమిలేయర్ ను వ్యతిరేకించే విషయంలో మాలాలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని మాలనాయకులు నేతల హరిబాబు ప్రజలు పాల్గొన్నారు.

మహారాణి కళాశాల వ్యవస్థాపక దినోత్సవానికి ఏర్పాట్లు

- ప్రిన్సిపాల్ జి.జ్యోతిర్మయి

పెద్దాపురం,మేజర్‌న్యూస్: పెద్దాపురం మహారాణి కళాశాల వ్యవస్థా పక దినోత్సవం సందర్భంగా రెండు రోజులు పాటు పలు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, ప్రిన్సి పాల్ డా.జి.జ్యోతిర్మయి తెలిపారు. 23న కళాశాల వ్యవస్థాపకుడు, దివంగత ఎస్.బి.పి.బి.కె.సత్యనారాయణ రావు జయంతి సందర్భ ంగా రక్తదాన శిబిరం, మెడికల్ ప్లాంట్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డా.జి.జ్యోతిర్మయి తెలిపారు. 24న వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి, విశ్రాంత డిఐజి నార్ని శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతిప్రధానొత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రిన్సిపాల్ డా.జి.జ్యోతిర్మయి తెలిఎ ారు.ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు,పలువురు ప్రజాప్రతి నిధులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం రూరల్ విద్యుత్ సబ్‌స్టేషన్ 11 కెవి మర్లావ ఫీడర్ ఆర్‌డిఎస్ఎస్ పని కారణంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33/11 కెవి దివిలి సబ్ స్టేషన్ పరిధిలోని చదలాడ, ఉలిమేశ్వరం, కాండ్రకోట, గుడివాడ, సిరివాడ, మర్లావ మరియు తూర్పుపాకలు గ్రామాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

నేడు ఎంఆర్ కాలేజ్ నందు మండల స్థాయి ఆటల పోటీలు

పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :పెద్దాపురం మహారాణి కళాశాల నందు గురువారం ఉదయం 9 గంటలకు పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిధిలో అండర్-14, అండర్-17 బాలబాలికల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారులు ఈరంకి ప్రభాకరశర్మ,వి.ఆర్.కె.చౌదరిలు తెలిపారు.

ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగాపెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

అడిగేదెవరు..ఆపేదెవరు..?

సెల్లార్ మాయ..! సెట్‌బ్యాక్స్ లెవయ్య...!

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

కాకినాడ స్మార్ట్ సిటీ నడిబొడ్డున దేవాలయం వీధిలో నిర్మిస్తున్న బహుళ అంతస్థుల అరాచక కట్టడం వెనుక ఉన్న సూత్రధారులు ఎవరనే అంశం హాట్ టాపిక్‌గా మారింది. కట్టడం దాదాపుగా రోడ్డుమీదకు వచ్చేసి రెండువైపులా ఉన్న రోడ్డుకి రెండు మీటర్ల వరకు వదలాల్సిన సెట్ బ్యాక్స్ ఖాళీ స్థలం ఎటువైపు పూర్తిగా వదలకుండా కట్టడం నిర్మిస్తుండడంతో పాటు .. సిల్ట్ అనుమతులు తీసుకుని అనగా పార్కింగ్ రోడ్డుకి సమాంతరంగా ఉండేలా నిర్మించడానికి అనుమతులు 'కుడా' మంజూరు చేయగా అలా నిర్మించకుండా సెల్లార్ నిర్మాణం చేపట్టినా అనగా, భూగర్భాన్ని దొలచి లోతుగా రోడ్డుకి 10 అడుగుల లోతుగా భూ పొరల్లోకి వెళ్ళి నిర్మాణం అరాచకంగా చేపట్టినా సంబంధిత అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది.. పట్టపగలు యాజమాన్యం రెచ్చిపోయి బహుళ అంతస్థుల నిర్మాణం యధేచ్ఛగా చేస్తున్నా అడ్డుకోవాల్సిన అధికారులు అక్రమార్కులతో అంటకాగడం విమర్శలకు తావిస్తోంది.

సెల్లార్ మాయ...సెట్‌బ్యాక్స్ లేవయ్యా..!

సెల్లార్ నిర్మాణం చేయ్యాలంటే ఆ భవంతి పూర్తి కమర్షియల్ కట్టడం అయితేనే అనుమతులు ఇస్తారు.దానికి సవాలక్షనిబంధనలు ఉంటాయి. అయితే ఈ బహుళ అంతస్తులనిర్మాణానికి సిల్ట్ అనుమతులు తీసుకొని అక్రమంగా సెల్లార్ గా నిర్మిస్తున్నారు .ఇది అసాధ్యం...గొప్ప సాహసం ఎంత గొప్ప నాయకుడ్కెనా అది జరగని పని... కానీ కాకినాడ దేవాలయం వీధిలో నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవన కట్టడం ఇలా యధేచ్ఛగా అరాచకంగా జరిగిపోతోంది. భూగర్భంలోనికి భూమి దొలచి 10 అడుగులకు పైగా లోతుగా నిర్మాణాలు నిర్మించి అక్రమంగా కట్టడం కడుతున్నారు.మరో వైపు నిబంధనల ప్రకారం అయితే మొత్తం నాలుగువైపులా ఆరు అడుగులు పైగా సెట్‌బ్యాక్‌గా ఖాళీ స్థలం వదిలి బహుళ అంతస్థు నిర్మించాలి. నాలుగు వైపులా ఎక్కడా ఖాళీ స్థలం వదలకుండా యధేచ్ఛగా నిర్మిస్తున్నారు. రోడ్డు కోసం వదిలిన 46 గజాల స్థలం ఆక్రమణకు గురైనట్లుగా చెబుతున్నారు. ఇదే గనుక జరిగితే మాస్టర్ ప్లాన్ అమలుకు విఘాతం ఏర్పడటం ఖాయం.

మార్టిగేజ్ ఉన్నా అక్రమాలా...!

నిబంధనల మేరకే బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు జరిగేలా ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తూ అనేక విధి, విధానాలు తీసుకు వచ్చింది. అందులో భాగంగా కొంత బహుళ అంతస్థుల్లో నిర్మణాలను మార్టిగేజ్ చేసుకుంటారు సంబంధిత అధికారులు. ఇలా ఈ భవనానికి గ్రౌండ్ ఫ్లోర్ కట్టడంలో 1042 చదరపు అడుగుల కట్టడాన్ని డాక్యుమెంట్ నెం. 16458/2022గా రిజిస్ట్రేషన్ కెఎంసికి చేసి అప్పగించారు. ప్లానుకి వ్యతిరేకంగా కట్టడాన్ని నిర్మిస్తే ఈ మార్టిగేజ్ క్లియర్ అవ్వదు. పౌరసేవలు ఈ భవంతికి అందవు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వరు. ఇన్ని నిబంధనలు ఉన్నా పట్టించుకోకుండా అరాచకంగా బహుళ అంతస్థుల భవంతిని నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారీతిన నిర్మించడం చూస్తుంటే అదృశ్య శక్తులు పెద్దస్థాయిలో ఉన్నట్లుగా అర్థం కాక మానదు. అయితే గత కమిషనర్ రమేష్‌కి ఈ బహుళ అంతస్థుల నిర్మాణం నిమిత్తం పెద్దమొత్తంలో లక్షలాది రూపాయలు లంచంగా అందించడం వల్లే ఇది జరుగుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమ బహుళ అంతస్థుల కట్టడంపై మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ,కూడా వైస్ చైర్మన్ భావన ఐఎఎస్ ఏవిధంగా స్పందిస్తారో, ఎలా చర్యలు చేపడతారో వేచి చూద్దాం..)

పెద్దాపురం వాసి నీలం శ్రీనివాస్‌కి 'కవిశేఖర'తో ఘన సన్మానం

- అభినందించిన పచ్చిపాల, బండారు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో ఈ నెల 7వ తేది నుండి 16వ తేది వరకు శ్రీ విజయ గణపతి 4వ నవరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా కుర్రా నారాయణరావు (బుజ్జి) (బహుమతుల దాత), గ్రామ ఉప సర్పంచ్ జోకా నానాజి ఆధ్వర్యంలో ఎలిశెట్టి కామరాజు, పంచాది రామకృష్ణ, ఇనుగంటి రామకృష్ణల పర్యవేక్షణలో సీనియర్, జూనియర్ మహిళా భజన పోటీలు అత్యంత వైభవంగా కొనసాగాయి. దీనిని పురస్కరించుకుని ఈ భజన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ హార్మోనియం విద్యాంసులు, గాయకులు, రచయిత నీలం శ్రీనివాస్ వ్యవహించి, తన నైపుణ్యంతో విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ విజయ గణపతి 4వ నవరాత్రి మహోత్సవాల నిర్వాహకులు, కాండ్రకోట గ్రామ భజన సమాజ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకుల ప్రోద్భలంతో నీలం శ్రీనివాస్‌ను 'కవిశేఖర' బిరుదుతో అత్యంత ఘనంగా సన్మానించంతో, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, భజన కళాకారుడు బండారు మంగబాబులు మాట్లాడుతూ కాండ్రకోట గ్రామంలో మహోత్సరమైన కార్యక్రమం, శ్రీ విజయ గణపతి 4వ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని, ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం మండలంలోనే కాకుండా, జిల్లా వ్యాప్తంగా ఎంతో అభినందించదగ్గ విషయమని, కావున ప్రతీ భజన కళాకారుడు ఎంతో ఆనందించవలసిన సమయం ఇదని వారు సంతోషం వ్యక్తం చేసి, కవిశేఖర బిరుదు గ్రహీత నీలం శ్రీనివాస్‌ను ఆలింగనం చేసుకుని, అభినందించారు. ఈ కార్యక్రమంలో జోకా సీతబాబు, ఎలిశెట్టి పెద వెంకటేశ్వరరావు, పోసిన రామకృష్ణ, ఘంటా రామస్వామి, మాజీ సర్పంచ్ బచ్చు సత్యనారాయణ, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారల సంఘం కార్యదర్శి గడపా శివబాబు, వీరయ్య చౌదరి, నెహ్రూ, దుర్గాడ రామారావు, కరెడ్ల వెంకటరమణ, కోట శ్రీనివాసరావు, సూర్యచక్రం, జోకా సత్తిరాజు (బాబ్జి), పోతిరెడ్డి బుజ్జి, కురుమెళ్ళ దొరబాబు, నరేంద్రపట్నం పెద్దకాపు, గ్రామ ప్రజలు, కమిటి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

ఎంఆర్ కాలేజ్ నందు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.జి.జ్యోతిర్మయి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మహారాణి కళాశాల నందు జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఆల్‌బెండజోల్ మాత్రలు విద్యార్థులకు ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా.జి.జ్యోతిర్మయి పాల్గొని మాట్లాడుతూ బాలబాలికలలో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునెప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం ఇలాంటి రుగ్మతలు కలిగించే నులుపురుగులు మనిషి ప్రేగులలో ఉంటాయని, వీటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండుసార్లు ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ చేస్తున్నాయని, ఆమె తెలిపారు. ఏడాది నుంచి రెండేళ్ళ లోపు పిల్లలకు 400 ఎంజి మాత్రను సగం పొడిగా చేసి, నీటితో కలిపి ఇవ్వాలన్నారు. 2 నుంచి 19 వరకు వారికి ఒక మాత్రను నమిలి, నీటితో మింగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పంట, రవాణా అనర్థాలపై అవగాహన

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ గ్రామాల్లో గంజాయి సాగు, రవాణా చేయడం వల్ల కలిగే అనర్థాల పై ప్రజలు అవగాహన పొందాలని మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గుర్తేడు ఎస్ఐ సాయికుమార్ గుర్తేడు పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన రావడికోట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు గంజాయి పంట, రవాణా వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పాతకోట సంతను సందర్శించి మారుమూల ప్రాంతాల్లో గిరిజన యువతకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమింపబడే పారా మిలిటరీ బలగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల నిమిత్తం అవగాహన కల్పిస్తూ ఉద్యోగాల కోసం రిజిస్ట్రేషన్ పోలీస్ స్టేషన్ లోనే ఉచితంగా చేయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మారేడుమిల్లి, గుర్తేడు పోలీసు స్టేషన్ పరిధిలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు

అంబాజీపేట,మేజర్న్యూస్ : గణపతి నవరాత్రులను పురస్కరించుకుని అంబాజీపేట సత్యసాయి నగర్ గణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారుల నృత్య ప్రదర్శనలు తిలకరించారు. అంతకుముందు స్వామి వారికి గరిక పూజ చేపట్టారు. నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక బండారువారివీధి వద్ద నెలకొల్పిన గణేషునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన చేపట్టారు. పలు గ్రామాల్లో స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని హట్టహాసంగా జరిపించారు.

నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు గడువు పెంపు

– ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2025-26లో ఆరవ తరగతి ప్రవేశ ధరఖాస్తుల స్వీకరణ గడువును ఈ నెల 23 వరకు పొడిగించినట్లు విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆరవ తరగతి ప్రవేవానికి నోటిఫికేషన్ విడుదల చేసామని కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లోని 43 మండలాలలో ప్రభుత్వ, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు అర్హులన్నారు. 2025, జనవరి 18న మూడు జిల్లాలోని సుమారు 45 కేంద్రాలలో పరీక్ష జరుగుతుందన్నారు. ఖుఖశీఖుఖ.స్వశీజ.అఅ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తెలిపారు.

అధ్యాపకుల పర్యవేక్షణలోనే లక్ష్య సాధన సాధ్యం

– ఎమ్ఎన్ఆర్ కళాశాలలో ఆకట్టుకున్న ఫ్రెషర్స్ డే వేడుక

అనపర్తి, మేజర్ న్యూస్ : అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైనదని, కళాశాలలో అధ్యాపకులు భోదనలను ఆచరిస్తే లక్ష్య సాధనకు తప్పక దోహదపడతాయని ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్ మల్లిడి అనంత సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్ ఎన్ ఆర్ జూనియర్ కళాశాల లో ఫ్రెషర్స్ డే వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎమ్ ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడం గర్వకారణమన్నారు. విద్య పై ఆసక్తి, జీవిత లక్ష్యాలను చేరుకోవాలనే తపన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి

ముఖ్య అతిథిగా విచ్చేసిన తాపేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం టి.సురేంద్ర చౌదరి మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో విద్య నేర్చుకున్న వారికే వివిధ రంగాల్లో అత్యుత్తమ అవకాశాలు ఉంటాయని, జీవితానికి ఎలాంటి లక్ష్యం లేకుండా కాలాన్ని వృధా చేయడం వల్ల సమాజంలో విలువను కోల్పోతారని అన్నారు. విద్యతోనే మనిషికి గుర్తింపు కలుగుతుందని, అధ్యాపకులుతో గౌరవంగా మెలుగుతూ వారి సూచనలతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సురేంద్ర చౌదరిని దుశ్శాలువా, పూలమాలలతో కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తమకు విద్యను అందించిన అధ్యాపకులను దుశ్శాలువా, పూలమాలలుతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామభద్రారెడ్డి, ఐఐటి అండ్ నీట్ ఇంచార్జ్ శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ షేక్ అమన్ రషీద్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

శిధిలావస్థకు చేరుకున్న కలింగల్లు

– పట్టించుకోని ఇరిగేషన్ యంత్రాంగం

గొల్లప్రోలు,మేజర్న్యూస్ : గొల్లప్రోలు మండలం సీతానగరం, లక్ష్మీపురం, ఏపీ మల్లవరం, ఆర్ఆర్బి చెరువు ఆయకట్టు సాగు భూములకు నీరు విడుదల చేసే ప్రధానకాలువల కలవట్లు 10 సంవత్సరాల క్రితం శిధిలావస్థకు చేరుకోవడంతో సీతానగరం, లక్ష్మీపురం, కుర్రోడు పంపు కాలువకు సాగునీరు క్రమబద్ధీకరించి సక్రమంగా నీటి విడుదల లేకపోవడంతో సీతానగరం ఆయకట్టు రైతులకు సాగునీరు ఇక్కట్లు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కుర్రోడు పంపుకాలవ,సీతానగరం పంట కాలువలు దశాబ్దాల నుండి కాలువలు పూడికతీతలు నోచుకోని కారణంగా వరద నీరు గట్లు తెంచుకొని పంట పొలాల నుంచి ప్రవహిస్తుందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల నుండి కాలువల పూడికతీత లేని కారణంగా కాలువల్లో గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలు, ఆవిరి దుబ్బులు దట్టమైనఅడవిని తలపిస్తున్నాయి. రైతులు సీతానగరం కాలువ గట్టున పొలాలకు వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు.కాలువల్లో బలమైన విష సర్పాలు, అడవి పందులు నివాసం ఏర్పాటు చేసుకుని అటుగా వెళ్లే రైతుల పైన దాడులకు తెగబడుతున్నాయని సీతానగరం, లక్ష్మీపురం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి నిలిపి రైతు సమస్యను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సీతానగరం, లక్ష్మీపురం, చేబ్రోలు ఆయకట్టు భూముల రైతులు ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రెండో పంట క్రాప్ హాలిడే ప్రకటిస్తామని హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనం కోసం నిత్యం వ్యాయామం చేయాలి

– డా.అడ్డాల

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక వైఎస్ఆర్ షటిల్ స్టేడియమ్‌లో ప్రపంచ ఫిట్‌నెస్ దినోత్సవం సందర్భంగా కాకినాడ ఐడిఎ సభ్యులచే వర్ధమాన క్రీడాకారులకు హాకీ స్టిక్‌లు, క్రీడా సామాగ్రి పంపిణీ చేసారు. మంచి క్రీడా నైపుణ్యం కలిగిన వర్ధమాన క్రీడాకారులను డా.జామి చైతన్య, డా.కిరణ్ ఎంపిక చేసి వారందరికీ క్రీడా సామాగ్రి కిట్ లు అందచేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా.అడ్డాల మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మన శరీరం ఫిట్‌గా ఉంటుందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ "మీ ఆరోగ్యమే మీ జీవితం"అనిఅన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం వలనఅధికబరువును నిర్వహించడంలో సహాయ పడుతుందని, గుండె జబ్బులు మరియు మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని మరియు కండరాలు మరియు ఎముకలను బలపరుస్తుందని మరియు శారీరక శ్రమ మానసిక స్థితిని పెంచుతుందని, ఆందోళన మరియు నిరాశను తగ్గించి మన జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది అని అన్నారు. రన్నింగ్, సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్ లేదా వేరొక ఏదైనా క్రీడలను ఆడటం ద్వారా మీ శరీర ఆరోగ్యం మెరుగుపరచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా.నాగేంద్ర, డా.సిరాజ్,డా.శ్రీనివాస్, డా.కిషన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అధికారం పోయాకైనా ఆడవాళ్లను అవమానించడం మానుకో జగన్‌రెడ్డి - సుంకర పావని

కాకినాడ సిటీ,మేజర్న్యూస్ : ముంబై నటి జత్వానీ కేసులో జగన్‌రెడ్డి తనపేరు బయటపడుతుందనే భయంతోనే తన సొంత మీడియా సాక్షిలో మహిళలను కించపరుస్తూ తప్పుడు రాతలు రాయిస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూన్నందుకు నిరసనగా మాజీ మేయర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమలకుమార్ సాక్షి పేపర్లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు మహిళా సంక్షేమం, మహిళా భద్రత అంటూ గడిచిన ఐదేళ్లూ ప్రచారార్భాటాలు చేసిన జగన్మోహన్ రెడ్డి సొంత పత్రికలో మహిళను తీవ్రంగా అవమానిస్తూ తన నైజాన్ని బయట పెట్టుకుంటున్నాడన్నారు. జగన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి సాక్షి పత్రికకు చైర్ పర్సన్ గా ఉండి సాటి మహిళలను అవమానించడం సిగ్గుచేటన్నారు. జత్వానీ కేసులో తాడేపల్లి ప్యాలెస్ లోనే స్క్రిప్ట్ రాసింది వాస్తవం కాదా, అంత పెద్ద సార్ చెప్పారని ఎఫ్ ఐఆర్ నమోదైన గంటలోనే జత్వానీని అరెస్ట్‌చేయడానికి ముంబై ఫ్లైట్ ఎక్కానని సస్పెండైన విశాన్ గున్నీ లిఖిత పూర్వకంగా ఇచ్చిన వివరణపై ఏం చెబుతావ్ జగన్ రెడ్డీ అంటూ నిలదీశారు. జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లేందుకు కనీసం డీజీపీ అనుమతి కూడా తీసుకోకుండా ముంబై వెళ్లడం దేనికి సంకేతం అంటూ ప్రశ్నించారు. జత్వానీ తప్పు చేసినట్టు ఆధారాలు లేవు. అయినప్పటికీ కేసు పెట్టడానికి ముందే ముంబై టికెట్టు బుక్ చేసుకున్నది వాస్తవం కాదా? అంటూ నిలదీశారు. పారిశ్రామికవేత్తను కాపాడేందుకు ఆమెపై ఏపీలో కేసు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడింది జగన్ రెడ్డీ కదా అని పావని ప్రశ్నించారు.గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు, నిత్యం మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతూనే ఉండేవి, అధికారం పోయాకైనా సరే ఆడవాళ్లను అవమానించడం మానుకో జగన్ రెడ్డి అంటూ సుంకర పావని హెచ్చరించారు.

పౌర్ణమి పర్వదినాన అమ్మవారి ఆరాధనతో సకల శుభాలు

కొవ్వూరు,మేజర్న్యూస్ : పౌర్ణమి పర్వదినాన అమ్మవారిని ఆరాధించిన వారికి సకల శుభములు కలుగుతాయని, శాస్త్రాలు చెబుతున్నాయని అర్చకులు మానేపల్లి సుందర గణేష్ పేర్కొన్నారు. బుధవారం భాద్రపద మాసం పౌర్ణమిని పురస్కరించుకొని కొవ్వూరు గోష్పద క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామి వారి ఆలయంలో బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి విశేషంగా బంతిపూలతో అలంకరించి, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయం నందు వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకుని నిమజ్జన కార్యక్రమాన్ని, నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మానేపల్లి సుందర గణేష్ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి మాసం పౌర్ణమి పర్వదినాన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందని భాద్రపద మాస పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారికి బంతిపూల అలంకరణతో పాటు సహస్ర కుంకుమార్చన కార్యక్రమం బ్రాహ్మణ ముత్తైదువులతో మహిళలతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. వినాయక చవితి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని స్వామివారికి 11 దినములు విశేష పూజలను జరిపించి బుధవారం నిమజ్జన కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా జరిపించడం జరిగిందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరదల నష్ట గణనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

కాకినాడ, మేజర్ న్యూస్ : గత జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల నష్ట గణనపై ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ), రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి ఆర్.పి.సిసోదియా అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. గత జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదలకు గురైన మండలాలు, ముంపుకు గురైన గ్రామాలు, దెబ్బ తిన్న గృహాల సంఖ్య, సంభవించిన మరణాలు, పరిహారాలు చెల్లింపు వంటి ఇతర నష్టాల గణన వివరాలను స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోదియా అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు సూచనలు మేరకు గత మూడు నెలలో కురిసిన భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా నష్టపోయిన రైతులకు, దెబ్బతిన్న గృహాలు ఇతర వాటికి పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. వరద నష్టం గణన ప్రక్రియ జిల్లా యంత్రాంగం పారదర్శకంగా చెప్పట్టిందని, ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో 16 మండలాలకు సంబంధించి 40 గ్రామాలు, 4 మున్సిపాలిటీ ప్రాంతాలు ప్రభావితం అయ్యాయని స్పెషల్ సీఎస్ ఆర్.పి.సిసోదియాకు జిల్లా కలెక్టర్ వివరించారు. పూర్తి వివరాలను త్వరలోనే నివేదిక రూపంలో సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే జనసేన పార్టీ లక్ష్యమని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మంగళగిరిలో పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనవాణి (జనసేన భరోసా) కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ నుండి ఎన్నికైన ఎమ్మెల్యే ఎంపీలు ఒక్కొక్కరు రెండు రోజులు చొప్పున పార్టీ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండి ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. గత 49 రోజులుగా నిర్విరామంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం, బుధవారం కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజల నుండి 58 అర్జీలు వచ్చాయని, ఇందులో 20 అర్జీలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందని, మిగిలిన అర్జీలను తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

తల్లి బిడ్డల మరణాలు తగ్గించేందుకు చర్యలు

కొవ్వూరు,మేజర్న్యూస్ : తల్లి బిడ్డ మరణాలు సమూలంగా తగ్గించేందుకు డాక్టర్ల పర్యవేక్షణలో పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో మాత్రమే సాధ్యపడుతుందని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి తెలిపారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని అచ్చాయమ్మ నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమానికి కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భావన రత్నకుమారి మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన దగ్గర నుండి సంబంధిత అంగన్వాడి కేంద్రం నందు నమోదు చేయించుకోవడం వలన నిరంతరం వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. గర్భవతి దశ నుండే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వలన బిడ్డ ఆరోగ్యంగా పోషకంగా జన్మించడం జరుగుతుందన్నారు. తల్లికి రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఐసిడిఎస్ సిడిపిఓ మమ్మీ , సూపర్వైజర్ ఉదయభాను, ఇంచార్జ్ హెచ్ఎం.ఉషారాణి, అంగన్వాడి వర్కర్లు వి.పద్మావతి, వి.ఎస్.బి.పార్వతి,గర్భిణీ తల్లులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

– నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ – కాకినాడలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా 5కే రన్ నిర్వహణ

కాకినాడ, మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ దృష్టిసారించాలని కాకినాడ నగరాన్ని స్వచ్ఛంగా.. సుందరంగా తీర్చిదిద్దుకునే బాధ్యత అందరిపైనా ఉందని నగరపాలక సంస్థ కమిషనం అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పరేషన్, కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు బుధవారం సాయంత్రం కాకినాడ నగరంలోని 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ భావన జెండా ఊపి ప్రారంభించారు. పారిశుధ్య మెరుగుకు చేపట్టాల్సిన పలు అంశాలను. అందరినీ ఆలోచింపజేసేలా వివ రించారు. పరిశుభ్రతపై అందరూ దృష్టిసారించి ఆరోగ్యకరమైన వాతావరణ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా యువత ఈ కార్యకలాపాల్లో యాక్టివ్గా ఉండాలని సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 15 రోజులపాటు నిర్వహిస్తున్నారని, అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతితో ఈ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం సంపూరంగా స్వచ్ఛంగా ఉండడమేనన్నారు. దీనిలో భాగంగా స్వచ్ఛతాకీ భాగీధారీ, సయార్ స్వచ్ఛతా సేవ, సఫాయిమిత్ర సురక్ష షివిర్స్ ఇలా మూడు థీమ్లలో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు, హాకీ క్రీడాకారులు, పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివేకానందర పార్కు నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఏసుబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఎస్ఈ సత్యకుమారి, ఈఈ మాదవి, ఎంహెచ్‌కె డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి

– బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గొరకపూడి చిన్నయ్య దొర

సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రార్దన్యత నివ్వాలని బీజేపీ పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర పిలుపునిచ్చారు. సామర్లకోట పట్టణంలో "బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని 'సేవా పక్షోత్సవాలు'లో భాగంగా డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం బుధ వారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య దొర మాట్లాడుతూ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటే దేశం ఆరోగ్యంగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ అధ్యక్షులు కాటంరెడ్డి ఏడుకొండలు, రూరల్ మండలం అధ్యక్షుడు తలాటం గంగ బాబు, పెద్దాపురం పట్టణ అధ్యక్షులు ఆల్లు ప్రసాద్, పెద్దాపురం రూరల్ మండల అధ్యక్షుడు పోతుల వీర ప్రభాకర్ రావు, సామర్లకోట నాయకులు యేలేటి రమేష్, దుర్గ ప్రసాద్ రెడ్డి, సత్తిరాజు, వీర ప్రకాష్ రావు, లంకా లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యయులు తోటకూర సాయి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంచి నడవడికతోనే మంచి భవిష్యత్తు

– సిఐ కె.అశోక్ కుమార్

రామచంద్రపురం,మేజర్న్యూస్ : జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ బుధవారం కల్పించారు. స్థానిక కృత్తివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఏ.వీరన్న అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పోస్కో చట్టం అంటే ఏమిటి టీనేజ్ వయసులో 18 ఏళ్లు నిండకుండా లైసెన్సు లేకుండా బైక్ నడిపితే వచ్చేటటువంటి అనర్థాలు చట్టం తీసుకునేటటువంటి చర్యలు గురించి వివరించారు. పూర్తిగా 19 సంవత్సరాల వస్తేనే గాని యుక్త వయస్సు వచ్చినట్లు కాదని, చిన్న వయసులో చేసినటువంటి చిన్న చిన్న పొరబాట్ల కారణంగా వివాహమైన తర్వాత ఎదుర్కొంటున్న వేధింపులు తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మత్తు పదార్థాలైన మద్యం, గంజాయికి యువత దూరంగా ఉండాలని, లేకుంటే జీవితం సర్వనాశనం అవుతుందని గమనించాలన్నారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో ముందుకు నడవాలి లేకుంటే కళాశాల జీవితాన్ని వీడి జైలు జీవితం గడపాల్సి వస్తుందని రామచంద్రపురం సిఐ కె.అశోక్ కుమార్ సున్నితంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ కుమార్‌ను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వీరన్న, పూర్వ విద్యార్థి సంఘం నాయకుడు సిరిగినేడి దుర్గాప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ వరద భాదితులకు పాస్టర్ల సంఘం సహాయం

పోలవరం, మేజర్ న్యూస్:విజయవాడ వరద భాదితులకు పోలవరం మండల ప్రేయర్ టీం సభ్యులు బుధవారం నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దైవ జనులు పిజె సుధాకర్ మాట్లాడుతూ మండల పాస్టర్ల సంఘం ఆర్థిక సహాయంలో 1లక్ష రూపాయల విలువైన నిత్యావసరాల కిట్లు విజయవాడలో సింగ్ నగర్, వైఎస్సార్ కాలనీ వరద బాధితులకు 275 కిట్లు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. ప్రభువు చెప్పినట్లు బాదలలో ఇబ్బందులలో ఉన్నవారికి సహాయమందించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో దైవజనులు బి జయరాజు, మోజెస్ శాస్త్రి ఇమ్మానుయేలు, క్రిష్టావర్, జోసెఫ్ రాజు, నెహెమ్యా, ప్రశాంత్, ఒలీవర్ డేవిడ్ పాల్గొన్నారు.

లక్ష దాటిన లడ్డు వేలం.. దక్కించుకున్న ట్రాన్స్ జెండర్..

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని దెబ్బల పాలెం లో గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన లడ్డూలు బుధవారం వేలం వేశారు. ఈ వేలం పాటలో పుర ప్రముఖులంతా పాల్గొని లడ్డు కోసం ప్రయత్నించారు. వారందరినీ దాటి పైలా శైలజ అనే ట్రాన్స్ జెండర్ లడ్డూలను దక్కించుకుంది మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో లడ్డు వేలం పాట 1 లక్ష 8705 రూపాయలకు పాకింది. పాటలో పాల్గొన్న నగర పంచాయతీ ప్రజలు విస్తు పోయారు. ఈ సందర్భంగా ట్రాంజెండర్ సైలెంట్ మాట్లాడుతూ సిద్ధి వినాయకుడి కృప వల్లనే లడ్డు తనకు దక్కిందని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆకాశపు బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర ధరల నియంత్రణకు కమిటీ తగిన సిఫార్సులు చేయాలి

– సీజన్ల వారి డిమాండు ఆధారంగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ ఉండాలి
– కలెక్టరు ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నిత్యవసర ధరల నియంత్రణకు అధికార యంత్రాంగం చేపట్టే చర్యలపై అధికారులు కార్యాచరణ సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం కలక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ధరల పర్యవేక్షణ, స్థిరీకరణ మరియు నియంత్రణ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఏ ఏ సీజన్లలో ఏ కూరగాయలు పండించడం జరుగుతోంది, ఎంత వరకు ఉత్పత్తి వొస్తోంది అనే వివరాలు నెల వారీగా గణాంకాలను ఖచ్చితంగా సేకరించి అధ్యయనం చేయాలని ఆదేశించారు. ప్రతీ నెల వారీగా నిత్యావసర వస్తువుల డిమాండు, దిగుబడి, వినిమయం ఆధారంగా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న కూరగాయలు , ఇతర నిత్యావసర సరుకుల ధరల పై దృష్టి పెట్టాలని, నివేదిక అందచేయాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మార్కేట్ లో ప్రీమియం, మీడియం, సాధారణ కేటగిరి లను అనుసరించి కూరగాయలు అందుబాటులో ఉంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రతీ వారం కమిటి సమావేశం నిర్వహించే క్రమంలో దళారుల ప్రమేయాన్ని నియంత్రించడం పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అందులో భాగంగా మూడు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆమేరకు నియంత్రణ పద్ధతులు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. రైతుకు అయ్యే ఉత్పాదక వ్యయం – రైతు గిట్టుబాటు ధర, హోల్ సేల్ వ్యాపారం వద్ద లభించే ధర – మార్కెట్ లో ధర లు, బహిరంగ మార్కెట్ లో జరిపే అమ్మకాల ధరలు పై నివేదిక కు అనుగుణంగా ప్రతి నెలా నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. తద్వారా వినియోగదారునికి నిత్యావసర వస్తువుల సహేతుకమైన ధరలకు అందుబాటులోకి తీసుకుని రావడం సాధ్యం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్ద మార్కెట్ ప్రాంతంలో రైతులు ప్రతి రోజూ ఉదయం కూరగాయలు, ఆకు కూరలు అమ్మకాలు జరుతున్నట్లు సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావడం ద్వారా, వారికి ఒక అనువైన చోట వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించాలని సూచించారు. మార్కెట్ యార్డు లేదా మరొక ప్రాంతంలో వారికి స్థలాన్ని కేటాయించి, అక్కడ వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పించడం పై జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరడం జరిగింది. తూకం, కొలతలు విషయంలో తనిఖీలు నిర్వహించాలని లీగల్ మెట్రాలజి అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉత్పత్తి తగ్గిందని కూరగాయ ఆకుకూరలు ధరల్లో వత్యాసం లేకుండా నియంత్రణా చర్యలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సూచించారు. సీజన్ వారీగా పంటలు వేసే విధానంలో క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ఎక్కడ నుంచి ఎక్కువగా ఏ ఏ కూరగాయలు పంటలు సాగు విస్తీర్ణం ఉందో గుర్తించి, అక్కడ నుంచి కొనుగోలు చెయ్యాల్సి ఉంటుందని, నో లాస్, నో ప్రాఫిట్ విధానంలో వినియోగదారులకు కూరగాయలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో కె ఎల్ శివ జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. విజయ భాస్కర్, డిఎంసి ఎస్ టి రాధిక, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఎస్ మాధవరావు, ఎమ్ సునీల్ వినయ్, బి. సుజాత కుమారి, ఏ.. దుర్గేష్ , ఎల్ అప్పల కొండ, ఎన్వివిఎస్ మూర్తి, శ్యామూల్ రాజ్, కమిటి సభ్యులు జి. అనంత రావు, టి. తాతబ్బాయి, పి రాంబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ జవ్వర్, ఉల్లిపాయలు హోల్ సేల్ మార్కెట్ ప్రతినిధి, రైతులు, జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మలాథిన్ స్ప్రేయింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: మూడవ విడత దోమల నివారణ చర్యలలో భాగంగా మలాథియన్ స్ప్రేయింగ్ పనులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం తాటాకులగూడెం గ్రామపంచాయతీ బర్రింకలపాడు గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన డెంగ్యూ వ్యాధి ప్రభలే అవకాశం ఉన్నందున స్ప్రేయింగ్ పనులు ప్రతి ఇంటికి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అలాగే అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ. వి పెద్దిరాజు, హెచ్ వి. నాగరత్నం, ఏఎన్ఎం లు ఆశాలు సర్పంచ్ వనమా రాంబాబు కార్యదర్శి వరలక్ష్మి పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పౌష్టికాహార మహోత్సవాలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని అంగన్వాడి సెంటర్ లో సామాజిక వేడుకలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించినట్లు జీ కే ఎం ఎస్ పి.లక్ష్మి సుజన తెలిపారు. అంగన్వాడి సెంటర్లో ఒక పండుగ వాతావరణం కల్పించి గర్భిణీలు బాలింతలకు మరియు రెండు సంవత్సరాల లోపు పిల్లలు గ్రామస్తులకు అందరికీ పోషణ మరియు ఆరోగ్య సూత్రాలు మరియు ప్రభుత్వం గర్భిణీలకు అందజేసే పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇది ప్రతి అంగన్వాడి సెంటర్ లో పదిహేను రోజులకు ఒకసారి ఈ వేడుక జరుపుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము అనుబంధ పోషకాహారం,ఆహారాల వైవిధ్యత గురించి,మరియు మహిళల రక్తహీనత నివారణ గురించి,పిల్లలో శారీరక పెరుగుదలకు అంచనా, మరియు శిశువు కి కేవలం తల్లిపాలు ఇవ్వాలి అనే విషయం గురించి, అనుబంధ పోషకాహారం సమయానుసార మార్పు మరియు పెంపుదల గురించి ప్రసవ సంసిద్ధత– ఆసుపత్రి మరియు గృహప్రసవం గురించి అనారోగ్యంతో ఉన్న శిశువుకు ఆహారం గర్భవతిగా ఉన్నప్పుడు సంసిద్ధత నవజాత శిశువు బాగోగులు మరియు కుటుంబ నియంత్రణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మేరీ మరియు అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు బాధితులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరులో ప్రైవేట్ వసతి గృహంలో బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన శశి కుమార్‌ను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్ డిమాండ్ బుధవారం పార్టీఆఫీస్ నందు జరిగిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,చిన్నారులు పట్ల రోజురోజుకి లైంగిక వేధింపులు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం . ఇటువంటి దాడులకు పాల్పడుతున్న దోషులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు వెంటనే వేయకపోవడం వల్ల ఇవి పెరుగుతున్నాయని . ఏలూరులో వెలుగులోకి వచ్చిన అమీనా పేట ప్రైవేటు వసతి గృహంలో వార్డెన్ భర్త శశి కుమార్ అనే వ్యక్తి వరుసగా బాలికలపై లైంగిక దాడులు పాల్పడటం చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అమీనాపేటలో నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహం నకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని తెలుస్తుందని .అన్నారు కాబట్టి వెంటనే జిల్లా , ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని కిషోర్ డిమాండ్ చేశారు.ఇంకా ఈసమావేశంలో వి,బిజగన్నాధ,కె,రామాంజనేయులు,జి.రవి కిషోర్,వివిఎన్ ప్రసాద్, వైఎస్ కనకారావు,హైమఎం.అరుణకుమారి పాల్గొన్నారు.

పిల్లలను కార్మికులుగా మార్చడం చట్టరీత్యా నేరం

– వారికి నిర్బంధ విద్యను అమలు చేయాలి
– డిఎల్ఎస్ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్ బాబు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం కార్మిక శాఖ మరియు ఇతర శాఖల వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కార్యదర్శి ప్రకాష్ బాబు మాట్లాడుతూ 6 నుండి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంద విద్య పొందడం వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ఈ వయస్సులో ఉన్న పిల్లలను కార్మికులుగా మార్చడం చట్ట రీత్యా నేరం, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. పిల్లలు విద్యాభ్యాసానికి దూరం కాకూడదని, వివిధ కారణాల చేత ప్రాథమిక విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి వారిని బడికి పంపించే దిశగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రకాష్ బాబు పలు సూచనలు చేశారు. వివిధ శాఖల సమన్వయ కృషితో పిల్లలను కాపాడి వారికి అవసరమైన సహాయం అందించాలని పేర్కొన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పిల్లల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు, వ్యవస్థలు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలందరికి మంచి విద్య, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులను కల్పించడం అందరి బాధ్యత అని న్యాయమూర్తి తెలియజేశారు. పిల్లలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం అడిషనల్ మున్సిపల్ కమిషనర్ పి.ఎమ్. సత్యవేణి , జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె.విజయ కుమారి,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.ఎస్.ఎమ్.వల్లి , బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ పి.సూర్య ప్రభావతీ , రెవెన్యూ శాఖ అధికార్లు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికార్లు, కార్మిక శాఖ అధికార్లు, విద్యా శాఖ అధికార్లు,పోలీసు అదికార్లు, తదితర శాఖల అధికార్లు, ఎనిఓ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

రెండు రోజులు మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి రాజమహేంద్రవరం పర్యటన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 19 , 20 తేదీల్లో రెండు రోజులు పాటు రాజమహేంద్రవరంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పర్యటిస్తున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్ సి డబ్ల్యూ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమం 19.09.2024 మరియు 20.09.2024 తేదీ లలో రాజమహేంద్రవరం లో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి హాజరవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా ప్రత్యేక మహిళా జైలును సందర్శించనున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా మహిళల నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహంలో అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం పట్టణానికి సంబంధించిన బాధిత మహిళల ఫిర్యాదులు స్వీకరిం చుటకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు 19.09.2024 గురువారం మ. 03.00 –04.00 వరకు 20.09.2024 శుక్రవారం మ.02.00 – 03.00 వరకు మహిళా కమిషన్ ఛైర్పర్సన్ అందుబాటులో ఉంటారని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయ వర్గాలు తెలియ పరచియున్నారు.

ఘనంగా సామూహిక శ్రీమంతాలు

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: మండలంలోని గుండుగొలనుకుంట గ్రామ సచివాలయ పరిధిలో ఐసిడిఎస్ జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు సెక్టార్ లో బుధవారం ఉదయం పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండారు ధనలక్ష్మి పాల్గొని గర్భవతులను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని డెలివరీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గర్భవతులకు వివరించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాకారపు నరసింహరావు చేతుల మీదగా గర్భవతులకు సారే సేరా పండ్లతో ఘనముగా సామూహిక శ్రీమంతాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశాల తల్లులు, కిషోర్ బాలికలు, పాల్గొన్నారు.

శ్రీదేవి నర్సింగ్ హెూమ్‌లో అరుదైన 9కేజీల కణితి గర్భసంచితో పాటు తొలగింపు

పాలకొల్లు,మేజర్ న్యూస్:పట్టణంలోని శ్రీదేవి నరసింహంలో డాక్టర్ ఉండి అప్పారావు సోమవారం సాయంత్రం కోనసీమ జిల్లా అంతర్వేది గ్రామానికి చెందిన వరికుర్తి లక్ష్మి అనే మహిళకు శస్త్ర చికిత్స చేసి గర్భసంచితో పాటు అరుదుగా పెరుగుతున్న తొమ్మిది కేజీల కణతను తొలగించారు. డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ 40 ఏళ్ల వైద్య చరిత్రలో ఇటువంటి అరుదైన ఆపరేషన్ మొదటిసారి చేశానని సిటీలోనే పెద్ద ఆస్పత్రిలోనే ఇటువంటి ఆపరేషన్లు చేస్తా రని ఆయన అన్నారు. ఆపరేషన్ చేయించుకున్న లక్ష్మీ ఆరోగ్య మంతంగా ఉందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మిని సూర్య ప్రతినిధి వివరాలు అడుగగా తాను జీవనోపాధి కోసం గల్ఫ్ లో ఉంటున్నానని అక్కడ కొద్ది కాలంగా నొప్పి వస్తుండటంతో ఆ నొప్పిని భరిస్తూ పని చేస్తూ వచ్చానని పది రోజుల క్రితం అంతర్వేదిక వచ్చానని నొప్పి తగ్గకపోవడంతో డాక్టర్ అప్పారావు కు చూపించగా స్కానింగ్ చేపించి కర్పసంచితోపాటు పెద్ద సైజు కనిత ఉందని నిర్ధారించారని సోమవారం సర్జరీ చేసి కణత తొలగించారని తాను ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని ఆమె తెలిపింది,

న్యాక్ బొమ్మూరులో సమగ్ర శిక్షాభియాన్ ఒకేషనల్ ఎడ్యుకేషన్‌పై టీవోటి శిక్షణ కార్యక్రమం

రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ : నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ అడ్వాన్స్డ్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బొమ్మూరు నందు, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జరిగిందని నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ సహాయ సంచాలకులు జున్నూరు రాజు తెలియ చేశారు. సోమవారం న్యాక్ కార్యాలయంలో శిక్షకులు మూడో రోజు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు వివరాలు తెలియ చేస్తూ, న్యాక్ ఆధ్వర్యంలో విద్యార్థులకి శిక్షణ అంద చేసే "శిక్షకులకు శిక్షణ" కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. . ఈ శిక్షణా కార్యక్రమానికి వివిధ జిల్లా నుండి 50 మంది ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ లు హాజరైనట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ద్వారా, సమగ్ర శిక్షా అభియాన్ లోని, ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్స్ట్రక్టర్ లకు, ఫీల్డ్ టెక్నీషియన్–అదర్ హెూమ్ అప్లియన్సెస్ జాబ్ రోల్ నందు శిక్షకులని శిక్షణ తరగతులని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 12 రోజుల పాటు జరిగే ఈ రెసిడెన్షియల్ శిక్షణను మాస్టర్ ట్రైనర్స్ సి.హెచ్, గంగాదాస్, ఏ. కార్తికేశ్వరయ్య ద్వారా శిక్షకులకు శిక్షణ తరగతులని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణానంతరం స్కిల్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిసిడిఒ ఎస్తేరు రాణి, శిక్షణ సమన్వయకర్త సయ్యద్ అహ్మద్, పర్యవేక్షణ అధికారి శిక్షకులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ముందుకు రావడం అభినందనీయం

ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

భీమడోలు,మేజర్ న్యూస్: తన పిలుపుకు స్పందించి విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు భీమడోలు మండలానికి చెందినదివ్యాంగులు ముందుకు రావటం అభినందనీయమని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు కేంద్రంగా పనిచేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి శాఖ సభ్యులు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రూ.6,100 సమకూర్చారు.ఈ మొత్తాలను బుధవారం శాసనసభ్యులకు ఆయన కార్యాలయంలో అందజేశారు.

కాలుష్యరహిత సమాజమే లక్ష్యంగా..

– స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి
– జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకోవడం కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక వై జంక్షన్ నుండి నందంగనిరాజు సెంటర్ వరకు స్వచ్ఛత హి సేవ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ ర్యాలీని ప్రారంభించడం జరిగిందన్నారు. సమాజం పరిశుభ్రంగా ఉంటేనే అభివృద్ధి, ఆరోగ్యం సాధ్యమన్నారు.

గ్రామాలు శుభ్రంగా ఉంచేందుకే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తున స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు లక్ష్యా లు నూరు శాతం సాధించడానికి సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి విద్యాశాఖాధికారి వి వెంకట్రాజు, ఉప విద్యాశాఖాధికారి, ఇ.వి.బి. యన్. నారాయణ, సి ఆర్ ఎం టి లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్ కే వి టి ప్రభుత్వ ఉన్నత పాఠ శాల, ఉపాధ్యాయులు, కంటిపూడి రామారావు, నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల చున్నిలాల్ జాజు ఉన్నత పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశస్త యాప్‌పై అవగాహన కార్యక్రమం

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్బీ తాడేపల్లిగూడెం మండలంలో సంజీవ్ నగర్ కాంప్లెక్స్ మీటింగ్ నందు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశస్త యాప్ నందు వివిధ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగుల పిల్లల వివరములు యాప్ నందు అప్లోడ్ చేయు విధానంపై ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్ కే బాల ఈశ్వరయ్య అవగాహన కల్పించారు. ప్రత్యేక ఉపాధ్యాయుని 21 రకాల వైకల్య లోపాలు పిల్లలు గుర్తించు విధానంపై అవగాహన కల్పించారు. కాంప్లెక్స్ చైర్మన్ బ్రహ్మం మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను ప్రతి ఒక్కరు ఆదరించాలని వారి విద్య అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పిల్లల వివరములు యాప్ నందు తప్పకుండా అప్లోడ్ చేసి సమగ్ర శిక్ష ద్వారా కల్పిస్తున్న సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు అందరికీ అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ కార్యదర్శి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, మండల సిఆర్పి నగేష్, తదితరులు పాల్గొన్నారు